ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే కడియం, కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా, అధికారులు

ప్రజాస్వామ్య దేశంలో ప్రజలే ప్రభువులు : కడియం

జనగామ చౌరస్తా, నవంబర్ 26 : ప్రజాస్వామ్య భారత దేశంలో ప్రజలే ప్రభువులని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ప్రజాపాలన విజయోత్సవ వేడుకలను నిర్వహించారు. రాష్ట్ర సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో అంతడపుల నాగరాజు, చక్రాల రఘు కళా బృందంతో ధూం ధాం, కళా ప్రదర్శనలు ఇచ్చారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్ భారత రాజ్యాంగంలోని పీఠికలో పొందుపర్చిన ప్రతిజ్ఞను ప్రమాణం చేశారు. కడియం మాట్లాడుతూ ప్రజలు చెల్లించే పన్నుల ద్వారా వేతనాలు పొందుతున్న పాలకులు, అధికారులు ప్రజలకు జవాబుదారిగా ఉండాలన్నారు. రాజ్యాంగంలో పొందుపర్చిన ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన సమానత్వం, భావ ప్రకటన స్వేచ్ఛ, హక్కులు ప్రతి పౌరుడికి చెందాలన్నారు.

విజయోత్సవ వేడుకల్లో 'పవర్ కట్'

కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ వేడుకల్లో అతిథులు ఎమ్మెల్యే కడియం, అధికారులు ఆశీనులయ్యే క్రమంలో ఒక్కసారిగా పవర్ కట్ అయ్యింది. దీంతో సభలో ఉన్నవారంతా 'కాంగ్రెస్ వొచ్చింది, కరెంట్ పోయిందని' వ్యాఖ్యానించడం కనిపించింది. అర నిమిషం తర్వాత కరెంట్ తిరిగి రావడంతో యథావిధిగా సభ కొనసాగింది.

పోటీ పరీక్షల్లో విద్యార్థులు రాణించాలి

బచ్చన్నపేట, నవంబర్ 26: వివిధ పోటీ పరీక్షల్లో విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటాలని డిప్యూటీ తహసీల్దార్ కిశోర్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం 9,10 తరగతి విద్యార్థులకు పునరుత్పాదక వనరుల అనే అంశంపై వ్యాచన రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కిశోర్ మాట్లాడుతూ గెలుపు, ఓటములు సహజమని, పట్టుదలతో ముందుకెళ్లి లక్ష్యాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తమ్మినేనిని సన్మానించిన బీఆర్ఎస్ నేత శ్రీకాంత్ గౌడ్

తమ్మినేనిని సన్మానిస్తున్న శ్రీకాంత్‌గౌడ్

దేవరుప్పుల, నవంబర్ 26: సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను మండలానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు శ్రీకాంత్ గౌడ్ సత్కరించారు. వీరభద్రం మంగళవారం ఇక్కడికి రాగా శ్రీకాంత్ గౌడ్– రమాదేవి దంపతులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డీజీ నర్సింహారావు, సత్యం, బీఆర్ఎస్ నాయకులు గూడూరు మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం

లింగాలఘనపురం, నవంబర్ 26 : అంగన్‌వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీడబ్ల్యూవో ఫ్లోరెన్స్ కోరారు. మండలంలోని వనపర్తిలోని అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం ఆమె పరిశీలించారు. గర్భిణులు, బాలింతలకు మెనూ ప్రకారం భోజనం వడ్డించే విషయంపై ఆమె ఆరా తీయడంతో పాటు వారితో కలసి భోజనం చేశారు. ఫోరెన్స్ మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, హౌంసమ్మ, పుష్ప, అంగన్‌వాడీ టీచర్లు గంగ, ఉమ, రేణుక పాల్గొన్నారు.

రాజ్యాంగంలోని హక్కులను వినియోగించుకోవాలి

పాఠశాలలో మాట్లాడుతున్న జడ్జి విక్రమ్

జనగామ రూరల్, నవంబర్ 26 : భారత రాజ్యాంగం దినోత్సవ వేడుకలను మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పసరమడ్ల శివారులోని చంపక్ హిల్స్‌లోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో జరిగిన వేడుకల్లో జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జీ విక్రమ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇదిలా ఉండగా పెంబర్తిలోని అంబేద్కర్ విగ్రహానికి మార్కెట్ మాజీ చైర్మన్ బాల్దె సిద్దిలింగం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ బాధ్యులు రవీంద్ర, ప్రధానోపాధ్యాయుడు లచ్చిరాంనాయక్, మాజీ సర్పంచ్ అంబాల ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ మూల రవి, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి నిర్మాల రత్నం, నాయకులు కంతిరి రాజు, భాస్కర్, జహీర్, దుర్గాచలం, ప్రేమ్‌సాగర్ పాల్గొన్నారు.

టీఎన్‌జీవో పాలకుర్తి సబ్ డివిజన్ కార్యవర్గం ఎన్నిక

మహేశ్ యాదవ్

కాసర్ల రాజు

పాలకుర్తి/దేవరుప్పుల, నవంబర్ 26 : పాలకుర్తి సబ్ డివిజన్ పరిధిలోని దేవరుప్పుల, కొడకండ్ల, పాలకుర్తి మండలాల తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నికలు మంగళవారం జరిగాయి. అధ్యక్షుడిగా పాలకుర్తి మండలం తీగారం జీపీ పంచాయతీ కార్యదర్శి బక్క మహేశ్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా దేవరుప్పుల తహసీల్దార్ కార్యాలయ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కాసర్ల రాజు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పాలకుర్తి దేవస్థాన సూపరింటెండెంట్ వెంకటయ్య, దేవరుప్పుల ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వడ్లకొండ సావిత్రి, జాయింట్ సెక్రటరీగా వీ లత, పబ్లిసిటీ కార్యదర్శిగా శివప్రసాద్, కోశాధికారిగా యుగేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ముత్తినేని వెంకటేశ్, ఈసీ మెంబర్స్‌గా కోమలత, అమర్నాథ్‌ను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని టీఎన్‌జీవో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఖాజాషరీఫ్, పెండెం శ్రీనివాస్ అభినందించారు.

CHANGE OF REGISTERED OFFICE ADDRESS

SABIO INFOTECH PRIVATE LIMITED, a Private Limited Company, registered under the Companies Act, 2013, bearing Corporate Identity Number (CIN): **U72900AP2017PTC104910.**
We hereby notify that the Registered Office of SABIO INFOTECH PRIVATE LIMITED has been shifted to a new address with effect from **26-04-2024.** The new address is as follows.
New Registered Office Address:
1734 Metro Pillar, Beside Big C Mobile Store, V Square building 2nd floor, Madhapur, Hyderabad, Ranga Reddy (D), Hyderabad-500033.
All future correspondence should be sent to the new address. Kindly update your records accordingly.
For and on behalf of the Board of Directors,
SABIO INFOTECH PRIVATE LIMITED
Sd/- **NARAINAIN ADAVALA** Managing Director

VAAGDEVI PHARMACY COLLEGE AUTONOMOUS
(Sponsored by Viswambhara Educational Society)
Approved by PCI, Affiliation to JNTUH
P.O. Bollikunta, Warangal-506 005 (Telangana State).
Cell: 7799096969
email: principalpharmacy@vaagdevi.edu.in, vaagdevipharmacy@gmail.com

NOTIFICATION FOR FACULTY RECRUITMENT PROFESSORS, ASSOCIATE PROFESSORS & ASSISTANT PROFESSORS

Faculty Positions in the following Departments
Pharmaceutics, Pharm. Analysis / Chemistry, Pharmacy Practice, Pharm.D, Pharmacology & Pharmacognosy
ELIGIBILITY & PAY SCALE: AS PER PCI NORMS
Interested Candidates may attend along with their resumes and original certificates, Pan, Aadhar, Three Pass port size photos on or before 29-11-2024.
Date: 26-11-2024 **Sd/- Secretary & Correspondent**
WWW.VAAGDEVIPHARMACYCOLLEGE.COM

గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి

- జనగామ ఎమ్మెల్యే పల్లా
- మండలాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

బోనకొల్లూరులో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పల్లా

బచ్చన్నపేట, నవంబర్ 26 : 'అమ్మా .. నీలిమా దవాఖానాకు వెళ్తున్నారా.. వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారా.. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం జనగామ నియోజకవర్గ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నా..' అని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బోనకొల్లూరులో సీసీ రోడ్డు పనులను చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నల్లనాగుల శ్వేతవెంకటాచారితో కలిసి ఆయన ప్రారంభించారు. పల్లా మాట్లాడుతూ ఉపాధిహమీ నిధులతో మండలంలోనే మొదటి ప్రాధాన్యతగా గ్రామంలో సీసీ రోడ్లు వేయిస్తున్నామని వివరించారు. పంచాయతీరాజ్ శాఖ నుంచి నిధులు మంజూరైతే ఇక్కడే రోడ్లు వేయిస్తానని ఆయన పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి ఇప్పటి వరకు సుమారు రూ.6 కోట్లు వెచ్చించి వైద్య సేవలందించామన్నారు. ఎవరైనా అనారోగ్య సమస్యలతో ఉంటే నీలిమా దవాఖానకు వెళ్లి వైద్యం చేయించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం మహిళల సూచన మేరకు డ్రైనేజీలు నిర్మించాకే సీసీ రోడ్లు వేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు సతీశ్‌రెడ్డి, తహసీల్దార్ ప్రకాశ్‌రావు, సూపరింటెండెంట్ శ్రీనాథ్‌రెడ్డి, నాయకులు బావండ్ల కృష్ణంరాజు, ఐలుమల్లయ్య, శ్రీనివాస్, ముశిని రాజుగౌడ్, వేణుగోపాల్, షబ్బీర్, హరిప్రసాద్, కొండి వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

నర్మెటలో..

నర్మెట : గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా అందరూ ఐక్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. నర్మెట మండలం వెల్దండలో ఈజీఎస్ నిధులు రూ.12 లక్షలతో చేపట్టిన అంగన్‌వాడీ భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేసిందన్నారు. జీపీ కార్మికులు వేతనాలు రాని విషయమై పలువురు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే ఎంపీడీవో, గ్రామ ప్రత్యేకాధికారులతో మాట్లాడారు. కార్మికులకు వేతనాలు చెల్లించాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీల్లో నిధుల కొరత ఉందని అధికారులు వివరించగా దీనిపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీఆర్ డీఈ చంద్రశేఖర్, ఏఈ ప్రదీప్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, రాష్ట్ర నాయకుడు గద్దల నర్సింగరావు, మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, మాజీ జడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు పెద్ది రాజిరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు ఆమెడపు కమలాకర్‌రెడ్డి, రామిని శివరాజ్, జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యుడు ఎండీ గౌస్, నాయకులు నీరేటి సుధాకర్, పగడాల నర్సయ్య, కుంటి కమలాకర్, మాజీ సర్పంచ్ నర్ర వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ మంకెన ఆగారెడ్డి, నాయకులు చేర్యాల సత్యనారాయణ, కంతి చిరంజీవి, నీల వెంకటేశ్, కల్యాణం మల్లేశం, జాజాల వెంకటరత్నం, పిట్టల నరేశ్ పాల్గొన్నారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల : రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన గాడి తప్పిందని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను విస్మరించి కమీషన్ల కోసం ఆ పార్టీ నేతలు వెంపర్లాడుతున్నారని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కమ్మరిపేట కాలనీలో అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ ఇచ్చిన హామీల మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారెంటీలు అమలు చేయాలన్నారు. లేకుంటే ప్రజలను సమీకరించి పోరాడుతామని స్పష్టం చేశారు. ఉద్యమ నేత కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు అభివృద్ధి, సంక్షేమ పథకాలు పెద్ద ఎత్తున అమలు చేశారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సీఎం అడ్డగోలు హామీలతో ప్రజలను మోసం చేశారని విమర్శించారు. బీడీ కార్మికుల సమస్యలపై స్పందించకపోవడం విచారకరమన్నారు. రానున్న రోజుల్లో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని పల్లా వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగళి జగన్మోహన్‌రెడ్డి, అధికార ప్రతినిధి చిలువేరు లింగం, నాయకులు జొన్నగోని సుదర్శన్ గౌడ్, ముద్దసాని వెంకట్‌రెడ్డి, దామెర ప్రభుదాస్, చెన్నూరి సంజీవ, భూక్యా జూంలాల్ నాయక్, వంగ రామరాజు, తాళ్లపల్లి రాజేశ్వర్ గౌడ్, ఏడెల్లి శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి పోషయ్య గౌడ్, అంకం రాజారాం, ముక్కెర బుచ్చిరాజ్ యాదవ్, మాటూరి రమేశ్, సిద్దిని మహిపాల్, పాండ్యాల రాజు, సాయిల్ల రాజు, సుంకరి రాజయ్య, యూత్ అధ్యక్షుడు మాల్యాల సుధీర్, గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

గిరిజనులపై కాంగ్రెస్ సర్కారు దమనకాండ

స్టేషన్‌ఘన్‌పూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 26 : లగచర్లలో గిరిజన రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తూ కేసులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నదని మాజీ ఎమ్మెలే తాటికొండ రాజయ్య అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను డివిజన్ కేంద్రంలో మంగళవారం నిర్వహించారు. బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెలే తాటికొండ రాజయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజయ్య మాట్లాడుతూ మహనీయుడు అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే దేశంలోని పౌరులందరికీ సమాన హక్కులు లభించాయన్నారు. మాదిగల ఓట్లతో సీఎం అయ్యానని చెప్పుకుంటున్న రేవంత్‌రెడ్డి క్యాబినెట్లో మాదిగలకు మంత్రి పదవి ఇవ్వలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, మాజీ సర్పంచ్ సురేశ్‌కుమార్, బంగ్లా శ్రీనివాస్, కనకం గణేశ్, గుండె రంజిత్, హీరాసింగ్, గుండె మల్లేశ్, మారపల్లి ప్రసాద్, సలీం, మాతంగి దేవయ్య, గుర్రం శంకర్ పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : మండలంలోని హిమ్మత్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి హెచ్ఎం మంగు జయప్రకాశ్ పూలమాలలు వేసి నివాలులర్పించారు. ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని హక్కుల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు.

గ్రామాలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తాం

రఘునాథపల్లి, నవంబర్ 26: గ్రామాల అభివృద్ధే ధేయంగా కృషి చేస్తున్నానని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం మండలంలోని కోమల్లలో రూ.20 లక్షలతో చేపట్టిన జీపీ భవన నిర్మాణానికి, రూ.12 లక్షలతో నిర్మించే అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. మాజీ ఎంపీపీ మేకల నరేందర్ –వరలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీహరి మాట్లాడుతూ రఘునాథపల్లి మండలాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. మొదటి విడుతలో గ్రామానికి 50 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని, కోమల్ల నుంచి కంచనపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మండల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్‌రెడ్డి, తహసీల్దార్ మోహ్సిన్, ఎంపీడీవో శ్రీనివాస్, సీడీపీవో ఫోరెన్స్, మాజీ జడ్పీటీసీ లింగాల జగదీష్‌చందర్ రెడ్డి, కాంగ్రెస్. కాంగ్రెస్ మండల, గ్రామ అధ్యక్షులు కోళ్ల రవిగౌడ్, బొల్లపల్లి ఎర్ర కుమారస్వామి, జనగామ మార్కెట్ డైరెక్టర్లు గాదె రమేశ్, బంద కుమారస్వామి, తోటకూర రమేశ్, నాయకులు మహ్మద్ భాష్మియా, పోకల శివకుమార్, లోనె శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తిలో జీపీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

లింగాలఘనపురం, నవంబర్ 26 : మండలంలోని వనపర్తిలో రూ.40 లక్షలతో నిర్మించే మోడల్ గ్రామపంచాయితీ భవనానికి, రూ.12 లక్షలతో చేపట్టిన అంగన్‌వాడీ భవనానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 9 లోపు రైతులందరికీ రూ.2 లక్షల లోపు పంట రుణాలు మాఫీ అవుతాయన్నారు. వనపర్తిలో అంతర్గత సీసీ రోడ్లనిర్మాణం కోసం రూ,20 లక్షలు మంజూరు చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డీవో గోపీరాం, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, డీపీవో స్వరూప, డీడబ్ల్యూవో ఫ్లోరెన్సు, సీడీపీవో రమాదేవి, పీఆర్ డీఈ రవీందర్, ఏఈ శ్రీనివాస్, తహసీల్దార్ ఆండాలు, నాయకులు పోకల శంకరయ్య, ఉంగరాల శ్రీధర్, కొల్లూరి శివకుమార్, దూసరి గణపతి పాల్గొన్నారు.

వైద్య పరీక్షలతో పాడి గేదెలకు గర్భ దారణ

దేవరుప్పుల, నవంబర్ 26: ఎదకు రాని పాడి గేదెలకు సకాలంలో వైద్య పరీక్షలు చేయిస్తే గర్భదారణ అవకాశం ఉందని వైద్యాధికారి శిల్ప అన్నారు. మండలంలోని సీతారాంపురంలో పశుసంవర్ధక శాఖ సహకారంతో మంగళవారం ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్సాశిబిరం నిర్వహించారు. శిల్ప మాట్లాడుతూ గ్రామాల్లో గోపాలమిత్ర సేవలను వినియోగించుకుంటే రైతుల సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్ జయపాల్‌రెడ్డి, జేపీవో శ్రీనివాస్, గోపాలమిత్రులు శోభన్‌బాబు, వీరస్వామి, యాకూబ్ పాషా, విజయపాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు బాసిపాక కొండయ్య పాల్గొన్నారు.

డ్రాగన్ ఫ్రూట్ ప్లాంటేషన్ ప్రారంభం

చిల్పూరు,నవంబర్ 26 : మండలంలోని పల్లగుట్టలో ఈజీఎస్‌లో మంజూరైన డ్రాగన్ ఫ్రూట్ ప్లాంటేషన్ పనులను చిల్పూరు దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు మంగళవారం ప్రారంభించారు. రైతు కుంచాల బుచ్చయ్యకి డ్రాగన్ ఫ్రూట్ ప్లాంటేషన్ మంజూరు కాగా 20 గుంటల్లో సాగుకు సబ్సిడీ ద్వారా రూ. 2.63208 మంజూరయ్యాయని అధికారులు తెలిపారు. డ్రాగన్ ఫ్రూట్స్‌తో రైతులకు ఆర్థికంగా మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్‌నాయక్, ఏపీవో మోహన్ రావు, టీఏ చేరాలు, ఎఫ్ఏ కుంచాల రాజు, మాజీ సర్పంచ్ రాజు, దార అశోక్‌పాల్, సతీశ్, మధు, యేసొబ్, కృష్ణ, పాల్గొన్నారు.

పూజలు నిర్వహిస్తున్న భక్తులు

తిరుమలనాథస్వామి ఆలయంలో పూజలు

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 26 : డివిజన్ కేంద్రంలోని తిరుమలనాథస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. రెండో రోజు మంగళవారం సేవాకాలం నివేదన, హారతి, తీర్థ ప్రసాద గోష్ఠి, ద్వారాతోరణం పూజలు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు కలకోట రామానుజాచార్యులు, నరేశ్, జీడికంటి వరుణ్, అరుట్ల మనిదీప్, అమరవది రామ, వెంకట శేషు, కొలిపాక సతీశ్, సునీత, వర్షిణి, కుంభం నరేందర్, హేమలత, దేవకి, నిర్మల, సౌమ్య, విమల, యాదమ్మ, రాజు, గోపి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న పసునూరి నవీన్

పాలకుర్తి, నవంబర్ 26: బీఆర్ఎస్ పార్టీపై, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నాయకులు తప్పుడు ఆరోపణలు మానుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఎఫ్ఎస్‌సీఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల ఆశోక్‌రెడ్డితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. నవీన్ మాట్లాడుతూ పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్‌లతో పాటు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డికి రాజకీయ అవగాహన లేదని ఎద్దేవా చేశారు. కొడంగల్‌లో పట్నం నరేందర్‌రెడ్డిపై గతంలో సీఎం రేవంత్‌రెడ్డి ఓడిపోయాడన్నారు. ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని నాడు రేవంత్‌రెడ్డి బహిరంగ ప్రకటన చేశారని గుర్తు చేశారు. ఆయన రాజకీయ సన్యాసం తీసుకున్నారా అని నవీన్ ప్రశ్నించారు. గత సీఎం కేసీఆర్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నాయకత్వంలోనే రాష్ట్రంలోని తండాలను జీపీలుగా గుర్తించి అభివృద్ధి చేశారని వివరించారు. యశస్వినీరెడ్డి 40 ఏళ్లు ఎమ్మెల్యేగా కాదు.. కేవలం 40 నెలలు ఉన్నా అదృష్టమేనన్నారు. కాంగ్రెస్ పాలనలో విద్యా వ్యవస్థ సర్వనాశనమైందన్నారు. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థినులు చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలపై ఎమ్మెల్యేకు ప్రేమ ఉంటే తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఎందుకు రెడ్డిలకు, వారి బంధువులకు ఇచ్చారని ప్రశ్నించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మంజూరు చేసిన అభివృద్ధి పనులకే ఎమ్మెల్యే భూమి పూజలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నారని చెప్పారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, జడ్పీ కో ఆప్షన్ మాజీ సభ్యుడు ఎండీ మదార్, ధరావత్ యాకూబ్‌నాయక్, బానోత్ మహేందర్‌నాయక్, కారుపోతుల వేణు, దొంతమల్ల గణేశ్, లకావత్ వెంకట్, గర్వందుల మల్లేశ్, జోగు గోపి, లకావత్ నాగరాజు, బీరెల్లి రవి వర్మ, గడ్డం హరి పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలపై రైతులు, కార్మిక సంఘాల నిరసన

కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

జనగామ, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ) : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల జాతీయ కమిటీ పిలుపు మేరకు మంగళవారం కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం, సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు, రాపర్తి సోమయ్య, గంగాపురం మహేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి యాటల సోమన్న, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు విజేందర్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సింగరపు రమేశ్ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై దశలవారీగా పోరాటాలకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. గిట్టుబాటు ధరల గ్యారెంటీ చట్టం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 'రైతుభరోసా'లో వానకాలం, యాసంగి నిధులను రైతుల ఖాతాలో తక్షణమే జమ చేసి, అన్నిరకాల పంటలకు బోనస్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు ఆది సాయన్న, జిల్లా కార్యదర్శి చొప్పరి సోమయ్య, ఏఐకేఎఫ్ జిల్లా కార్యదర్శి రవీందర్ గౌడ్, మత్